వేదవిజ్ఞానము

123
2-87

Acc No 5064

చర్ల గణపతిశాస్త్రి

వెల: 10-00

1985
ుదటి ముద్రణము
జయదశమి
తులు-: 500

లలిత ఆర్టు ప్రెస్
విశాఖపట్నం–1

Acc No 5064
294.109 SHA

చర్ల గణపతిశాస్త్రి
33 కిర్లంపూడి లేఔటు
వాల్తేరు–3
[illegible]

వేదము — సత్యాన్వేషణ

వేదములు భగవంతుని నిశ్వాసలవంటివనియు వానికి కర్త అని ఎవఁడును ఉన్నట్లు తెలియుటలేదు గాన అవి అపౌరుషేయములనియుఁ బెద్దలందురు. వేదములు వర్ణాశ్రమ ధర్మములను గూర్చి చెప్పినవి. ఈ వేదములను శ్రుతులు (ధ్యానావస్థలో ఋషులకు వినఁబడినవి.) అనియు అందురు. వీనిని స్మరించి చెప్పఁబడినవి స్మృతులు, ఆ స్మృతులను మనువు ఆపస్తంబుఁడు మొదలగువారు చెప్పిరి. అందులో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రు లనువర్ణములవారు నల్గురు కలరనియు వారి వారికి వేరువేరు కర్మలున్నవని ఆ ఋషులు చెప్పిరి. వేదములు చదువుట, చదివించుట, యజ్ఞములు చేయుట చేయించుట, దానము చేయుట పుచ్చుకొనుట అను ఆరు కర్మలు బ్రాహ్మణులకుఁ జెప్పఁబడినవి. వేదములు చదువుట, యజ్ఞములు చేయుట, దానమిచ్చుట, యుద్ధముచేయుట, రాజ్యపాలనము అను కర్మలు క్షత్రియులకుఁ జెప్పఁబడినవి. వైశ్యులకు మొదటి మూఁడును వర్తకము చేయుట, పశుపాలన, కృషి కర్మ అని చెప్పఁబడెను. శూద్రులకు సేవ చేయుట వృత్తి అని చెప్పఁబడినది.

> యోఽనధీత్య ద్విజో వేద మన్యత్ర కురుతే శ్రమం
> స సాన్వయః శూద్రసమః పాత్రతాం న ప్రపద్యతే

తల్లి గర్భమునుండి పుట్టుట, గురువు దగ్గర జ్ఞానము పొందుట (జ్ఞాన జన్మ) అను ఈ రెండుజన్మలు గలవారు ద్విజులనఁబడిరి. వారు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు అయి యున్నారు. ఆ ద్విజులు అనఁగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు వేదము చదువక ఇతరములందు శ్రమ చేసినచో వారును శూద్ర సమానులవుదురని స్మృతి చెప్పుచున్నది. ఆ వేదము కూడ అర్థము సహితముగాఁ జదువకపోయినచో వాఁడు ఎద్దు మొద్దువంటివాఁడు. అర్థజ్ఞానములేని వేదమువలన ఉపయోగము లేదని యాస్కాదులు చెప్పిరి. ఆ బ్రాహ్మణులు కూడ పై కర్మలే చేయవలయునే కాని సేవా వృత్తియు ధన సంచయమును చేయరాదనియు శరీరపోషణముకంటె ఎక్కువ యుంచుకొనరాదనియు స్మృతులు ఘోషించినవి. "సేవా వృత్తిః శ్వ వృత్తిః స్యాత్, శ్వ వృత్తిర్నకదాపిచ" "కృషి కర్మచ కారయేత్" సేవావృత్తి కుక్కవృత్తి

యనియు ఆ వృత్తి యెన్నటికిఁ జేయరాదు. జీవికకు తప్పనిసరియైనచో ఆపద్ధర్మముగా "కృషి కర్మ" మాత్రము చేయించవలెననియు స్మృతులు ఘోషించినవి. ఇది ప్రాచీన ధర్మము.

ఇదివరలో ఇటువంటి కర్మలు చేయువారున్నను నేడు మాత్రము ఎవరో కొందరె వ్రేళ్ళమీద లెక్కపెట్టఁదగినవారుగనే యున్నారు. పూర్వము చెప్పఁబడిన ధర్మముల ప్రకారము అర్థజ్ఞాన పూర్వకముగా వేదములు చదువక, సేవకవృత్తి చెయుచు ధనసంపాదనము చేయుచుండుటచే వారు వేదధర్మము నుండి భ్రష్టులైనట్లే. కాని నేడు పై ధర్మములు ఆచరించకపోయినను జన్మ చేతనె బ్రాహ్మణులమనుకొనువారిని బట్టి వారివలెనే మేమును ఎందుకు వేదములు చదువరాదు? మాకంటె వారి ఘనత ఏమి" అని నేటివారు చెప్పుచున్నారు. మరియు శూద్రాదులు వేదార్హులు ఎందుకు కారు అని ఈ క్రింది సూక్తులను ప్రమాణముగా చెప్పుచున్నారు.

యథేమాం వాచం కళ్యాణీ మావదాని జనేభ్యః
బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయచార్యాయ స్వాయ చారణాయ
(యజు. అధ్యా. 26–2)

ఈ కళ్యాణమైన వేదవాక్కును బ్రాహ్మణునకు, రాజునకు, శూద్రునికి, వైశ్యునికి స్వసంబంధియగు వానికి చెప్పితినో అట్లే నీకు చెప్పుచున్నాను" అను సూక్తి యజుర్వేదములోఁ గనిపించుచున్నది. వారివారి ప్రవర్తనను బట్టియు శూద్రాదులు బ్రాహ్మణాదులుగాను, బ్రాహ్మణాదులు శూద్రాదులుగా నవుదురు.

శూద్రోబ్రాహ్మణతా మేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతామ్
క్షత్రియాజ్జాత మేవంతు విద్యాద్వైశ్యాత్తథైవచ
(మను. 10– 5)

అని యీ సూక్తి చెప్పుచున్నది.

ధర్మచర్యయా జఘన్యోవర్ణః పూర్వం పూర్వం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ అధర్మ చర్యయా పూర్వోవర్ణో జఘన్యం జఘన్యం వర్ణమాపద్యతే జాతి పరివృత్తౌ
(అపస్తంబ)

ధర్మాచరణచే క్రింది క్రింది వర్ణము తనపై పై వర్ణమును పొందును. అధర్మాచరణచేత పైపై వర్ణము తన క్రింది వర్ణమును పొందును అని యాప స్తంబుడు చెప్పెను.

స్వాధ్యాయేన జపైర్హోమై స్త్రైవిద్యేనేజ్యయా సుతైః
మహా యజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః

(మను. 2-28)

బాగుగానున్న మంచి చదువుచేత, జపములచేత, హోమములచేత వేద త్రయ పాఠముచేత ఇష్టిచేత, సుతులచేత, మహాయజ్ఞములచేత యజ్ఞములచే ఈ శరీరము బ్రహ్మకు సంబంధించినదిగా అనఁగా బ్రాహ్మణవర్ణముదిగా చేయ బడుచున్నది అని

న విశేషో౽స్తి వర్ణానాం సర్వం బ్రాహ్మ్యమిదం జగత్
బ్రహ్మణా పూర్వ సృష్టం హి కర్మభి ర్వర్ణతాంగతం (భారతము)
చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః (గీత)

వర్ణములలో విశేషము లేదు. బ్రహ్మచే సృజింపబడినవి. కర్మలచే అయా వర్ణములైనవి. నాచేత గుణకర్మల విభాగమునుబట్టి నాలుగు వర్ణములు సృజింపఁబడినవి అను సూక్తులను నేటివారు సత్త్వాది గుణములనుబట్టి బ్రాహ్మ ణాదులుగాఁ జేయఁబడిరని చెప్పుదురు. పూర్వులు వారువారుచేసిన సాత్త్వి కాది గుణకర్మలనుబట్టి బ్రాహ్మణాదులుగా సృజించితినని యర్థము చెప్పుదురు. మరియు దీనికి ప్రమాణముగా నిట్లు చెప్పుదురు.

"రమణీయచరణా రమణీయాం యోనిం ప్రపద్యంతే కపూయ చరణాః కపూయాం యోనిం ప్రపద్యంతే శ్వయోనిం వా చండాల యోనింవా"

"మంచి ప్రవర్తనగలవారు మంచిజన్మను పొందుదురు. చెడు ప్రవర్తన గలవారు కుక్కగానో చండాలుడుగానో పుట్టుదురు" అని.

మరియు శస్త్రగురువులు ద్రోణ, కృపాచార్యాదులు యుద్ధముచేసినను బ్రాహ్మణులుగానే పరిగణింపబడిరి. బ్రహ్మజ్ఞానమున్న జనకాదులు క్షత్రి యులుగాను విదురాదులు శూద్రులుగాను పరిగణింపఁబడిరి.

విశ్వామిత్రుడు క్షత్రియుఁడైనను శమాది గుణములు పొంది బ్రహ్మర్షి యయ్యెను.

మఱియు వ్యాసమహర్షిచే రచింపఁబడెనని చెప్పఁబడు సిద్ధాంత దర్శనములో నిట్లు చెప్పఁబడెను.

గుణేభ్యో భేదో జాతిక్రియా కాలానాం (సిద్ధాం. 1-4-12)

గుణములఁబట్టి జాతికి క్రియకు కాలమునకు భేదము కలుగును. శుద్ధ సత్త్వగుణంబుచేత బ్రాహ్మణ జాతియు, సత్త్వము నాశ్రయించిన రజోగుణంబుచేత క్షత్రియజాతియు తమోగుణము నాశ్రయించిన రజోగుణముచేత వైశ్యజాతియు రజోగుణమునాశ్రయించిన తమోగుణముచేత శూద్రజాతియుఁ గలుగును. క్రియలంటే శమ శౌర్య కృషిసేవాదులు. కాలము అంటే సత్యయుగ త్రేతాయుగాదులు.

నోన్మేషశ్చే త్స్వవృత్తేరన్య జాతీయాః (సిద్ధాంత. 1-4- 4. కృత)

సత్త్వాది గుణములు భాసిల్లక శౌర్యాదులు భాసిల్లినచో బ్రాహ్మణ కులమునందుఁబుట్టినను క్షత్రియుఁడేయగును. శౌర్యాదులు భాసిల్లినచో క్షత్రియకులమందు పుట్టినను బ్రాహ్మణుడేయగును. ఇట్లే వైశ్య శూద్రుల విషయమైనను గ్రహింపవలెను.

పై వానిని బట్టి చూచినచో ఎవరు ఎట్టివారో తెలిసికొనుటలో చిక్కులు గలుగుటయే యగును. ఒకే కులమందుఁబుట్టిన వారుగూడ వారి వారి స్వభావములను బట్టి భిన్న జాతీయులు కావలసివచ్చును. లోక వ్యవహారములోఁ గూడ సాంకర్య మేర్పడును.

కాని సాధారణముగా మానవులు తమ తమ తల్లి దండ్రుల గుణకర్మలు గలవారై యుందురు మఱియు తమ తల్లిదండ్రుల వృత్తుల ప్రకారము ఆలవాటుల ప్రకారము నడుచు చుందురు. ఆహార వ్యవహారములు గూడ తల్లి దండ్రులను బట్టి యింటి పరిస్థితులను బట్టి వాని కనుగుణముగానుండును. ఎవరైన నొకడు శౌచ వంతుఁడై సాత్త్విక ప్రవృత్తిగల వాఁడైనను కుటుంబము లోని వారందఱు అట్లుండుట లేదు.

తల్లి దండ్రులు వారి బంధువులు శౌచము సాత్త్వికాది గుణములు గలవారైనచో వారి సంతానము కూడ అట్లేయుండును. తల్లిదండ్రులు వారి బంధువులు సాత్త్విక శౌచాది గుణములు లేని వారైనచో వారి సంతానము గూడ అట్లే యుండుట మనము చూచు చున్నాము. కనుక పూర్వులు జన్మను బట్టి కులములు వ్యవహరించుటలోని యాశయము కావచ్చును.

ఒక వేళ తల్లి తండ్రులు శౌచాదులు లేని వారైనను ఒకానొకడు సత్త్వాది గుణవంతుడుగా నుండవచ్చును. అట్టివానిని బ్రాహ్మణుని క్రింద గ్రహించి వానికి వేదాదులు బోధింపవచ్చును ఇందుకు విశ్వామిత్రుడు సత్యకామజాబాలుండు మొదలగు వారిచరిత్ర లిందుకు నిదర్శనములు

చలితశ్చైనాన్ స్వధర్మేస్థాపయేత్ (గౌ 11)

స్వధర్మము నుండి పడిన వారిని రాజు వారి వారిధర్మములలో నుంచుచు నట్లుండనివారిని క్రింది వర్గములలోనికి పంప వలెను

పై పై వర్ణములనబడు వారిలో అధర్మ ప్రవర్తనలును క్రింది వర్ణములనబడు వారిలో ధర్మ ప్రవర్తనలును కనబడు చున్నవి.

వైదిక ధర్మము నుండి జారిన బ్రాహ్మణులు చాలమంది వేదములు చదువక సేవక వృత్తిని చేయుచున్నను కొంత వరకు శౌచము సాత్త్విక ప్రవృత్తియు గలిగి యుండుట ఇతరులు చాలమంది అట్లు ఉండకపోవుట నేడు వారి ఆచారవ్యవహారములలోఁగనుపట్టుచున్నది.

పూర్వులు చెప్పిన ప్రకారము ఎనిమిదవ యేటనే సరియైన యాశ్రమములకుఁబంపి, బ్రహ్మత్త్వమును, బ్రహ్మచర్యమునకును గృహస్థాద్యాశ్రమములకును ముఖ్యాశయమైన వేద విజ్ఞానమును తెలిపి నిజమైన జ్ఞానులనుగావించినచో మన భారత సంస్కృతి తిరిగి తల యెత్తుకొని ప్రపంచమునందు గురుస్థానమును పొందఁగలుగును.

ధనములు ఉద్యోగములు ఆశించి బ్రాహ్మణులు పతితులైరి. జీవితములకు జ్ఞానమె లక్ష్యముకాని ధనము ఉద్యోగములు కావని గ్రహించి వానికై ఎగబడకుందురుగాక. ఇందు వేదములను గూర్చిన వివరణమును, ఆవేదముల చదువు పద్ధతులును వానినర్థము చేసికొనుటకు వైదికవ్యాకరణము నిఘంటువును చేర్పబడెను. వీనినిగ్రహించి వేదవిజ్ఞానులగుదురుగాక.

ఇట్లు, విధేయుడు
చర్ల గణపతి శాస్త్రి

విషయ సూచిక

		పుట
1	వేద పదమునకు అర్థము. వేదములెన్ని?	1
2	వేదములు మూడు అపౌరుషేయములు	2
3	ఋగ్వేదాది విషయ వివరణము	4
4	వేదములర్థసహితముగా చదువవలెను	5
5	విద్యలు–ఋగ్వేదము–ఋక్కులు	9
6	దేవతలెందఱు	10
7	ఋక్కులెన్ని విధములు	11
8	పరోక్ష కృత ఋక్కులు	12
9	ఆధ్యాత్మిక ఋక్కులు	13
10	అగ్ని వాయ్వాదులు జడములు కావు	13
11	వేదములు ఏల ఫలించుట లేదు	15
12	ఋషులు మంత్ర ద్రష్టలు – దేవతలు వైద్యులు తినరు	16
13	యజుర్వేదము	18
14	సామవేదము–అథర్వవేదము	20
15	అగ్న్యాదుల స్థానము	23
16	అగ్ని–వాయువు–ఇంద్రుడు–సూర్యుడు	25, 26
17	ఋగ్వేదాదుల శాఖాదులు	28
18	ఋగ్వేదములోని విషయ విభాగము	30
19	ఋక్ యజుర్వేద బ్రాహ్మణ విషయములు	32
20	వామనావతార కథ	33
21	శునశ్శేప కథ	38
22	వృత్ర కథ	40
23	యమీయముల సంవాదము	42
24	మంత్రములు చదువు రీతులు	46
25	వైదిక వ్యాకరణము	64
26	వైదిక నిఘంటువు (శ్లోక రూపము)	79
27	అకారాది వైదిక పద నిఘంటువు	93

వేద విజ్ఞానము

"విదంతి అనేన ధర్మం" దీనిచే జనులు ధర్మమును తెలిసికొందురు కనుక వేదము అని వేదశబ్దమునకు వ్యుత్పత్తి అర్థము. ఇది విదజ్ఞానే అను ధాతువు నుండి ఏర్పడిన రూపము, విద విచారణే (విచారణయందు) "విద సత్తాయాం (ఉనికియందు) విదజ్ఞానే (జ్ఞానమందు) విద్లృ లాభే (లాభమందు) ఏతేషాం ధాతూనాం విషయే వర్తతే యస్మాత్ తతోవేద ఇత్యుక్తః" విద అను క్రియ విచారణ, ఉనికి, జ్ఞానము, లాభము అను అర్థములందు ఉన్నది కాన వేదము అని చెప్పబడినదని శంకర భాష్యము. "ఇష్టప్రాప్త్యనిష్టపరిహారయో రలౌకిక ముపాయంయో వేదయతి సవేదః" ఇష్టము లభించుటకును అనిష్టము పోగొట్టు కొనుటకును అలౌకికమైన యుపాయమును తెలుపునది వేదము.

ప్రత్యక్షేణానుమిత్యా వా యస్తూపాయో న బుధ్యతే
ఏవం విదంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా.

ప్రత్యక్షముగాఁగాని, అనుమాన ప్రమాణముచేతఁగాని దేనికి ఉపాయము తెలియఁబడదో అది వేదముచేత తెలియబడును. కాన దీనికి వేదమను పేరు వచ్చినది. స్వర్గాదులుగాని పుత్రకామేష్టినిబట్టి పుత్రజననము దర్శపూర్ణ మాసాది కర్మల ఫలములు పాపపుణ్యములు యజ్ఞాదులవల్ల వచ్చు వర్షాది యోగములు, సోమయాగ వాజసనేయ రాజసూయాదుల వచ్చు పుణ్య ఫలములును స్వర్గాదులును వేదమువల్ల దెలియనగును. అవి ప్రత్యక్షానుమాన ప్రమాణాదులవల్ల తెలియవు. ప్రత్యక్షాది ప్రమాణాన వగతార్థ బోధకత్వం వేదత్వం" అని సూక్తి. ఇట్లు చేసినచో స్వర్గము వచ్చును. ఈ కర్మలు చేయక పోయినచో పాపము కలుగును. వృష్టి, పుత్ర స్వర్గాది ఫలములను ప్రత్యక్షానుమానాదులు బోధింపలేవు. "మంత్ర బ్రాహ్మణయోర్వేద నామధేయం" మంత్రభాగములు బ్రాహ్మణ భాగములు వేదములని చెప్పఁబడునని ఆపస్తంబ మహర్షి బ్రాహ్మణభాగములు వేదములు కావని దయానందస్వామి.

వేదములెన్ని

అనంతావై అను సూక్తినిబట్టి వేదములు అనంతములు అని తెలియుచున్నది. "భరద్వాజోహత్రిభిరాయుర్భిర్బ్రహ్మచర్యమువాసతం జీర్ణిం స్థవి

రం శయానం ఇంద్ర ఉపవ్రజ్యోవాచ. భరద్వాజ యది చతుర్థమాయుర్ద ద్యాం కిమనేన కుర్యాః. బ్రహ్మచర్య మేవేతేన చరేయమితి హోవాచ. తం హత్రీన్ గిరిరూపా నజ్ఞాతానివ దర్శయామాం చకార, తేషాం హైకైకస్యా న్ముష్టిమాదదే సహోవాచ భరద్వా జేత్యామంత్ర్య వేదావై ఏతే. అనంతా వై వేదాః" ఇతి.

"నీకు నాలుగింతలు ఆయుర్దాయము ఇచ్చినను వేదములను తెలిసికొన లేవు. అవి అనంతములు. అవి గోవేదములు పర్వతములంతటివి, నీవీ మూడు జీవితములలో తెలిసికొన్నది ఈ మూడు గుప్పిడులే అని భరద్వాజునితో ఇంద్రుడనెను. తై. బ్రా. 3-10, 11, 34)

వేదములు మూడు

జ్ఞానప్రదములైన వేదములు అనంతములైనను నేడు బాహ్యరూపముగ చూచినచో అవి మూఁడు. లోకవ్యవహారములో వి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము అని నాలుగు విధములు చెప్పఁబడినను విషయవిభాగమునుబట్టి చూచినచో అవి మూఁడె అని గ్రహింపవలెను. "త్రయీ వై విద్యా ఋచోయాజుంషి సామాని" అని శతపథము (శత. 4-6-7-1) లో చెప్పబడెను. వేదవిద్య ఋక్కులు యజుస్సులు సామములు అని మూఁడు విధములు. వానిని త్రయి అందురు. అని. "ఇతి వేదాస్త్రయ స్త్రయీ" ఇట్లు వేదములు మూఁడు అని యీ విధముగా నిఘంటువులందును చెప్పఁబడెను. కనుక విషయ విభాగమును బట్టి మూఁడు అన్నను బాహ్యరూపమును బట్టి నాలుగు అన్నను విరోధము లేదు.

వేదములు అపౌరుషేయములు

అవి అపౌరుషేయములు అవి ఏ పురుషునిచేతను రచింపఁబడినవి కావు. నిత్యములు. "అనాది నిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా" ఆదౌ వేదమయీ దివ్యా తతః సర్వాః ప్రవృత్తయః" (మహాభారతము 12-224-55) ఆది అంతములు లేని నిత్యమైన వాక్కు స్వయంభువుచే పైకి వెల్లడిచేయబడి నది. అది ఆదిలో దివ్యమైన వేదమయ వాక్కు. దానినుండి సర్వ ప్రవృ

త్తులు బయలుదేరినవి, అని. "తస్మాద్యజ్ఞాత్సర్వ హుతః। ఋచః సామాని జజ్ఞిరే। ఛందాంసి జజ్ఞిరే తస్మా। ద్యజు_స్తస్మా దజాయత" (యజు 31-7) ఆ యజ్ఞమునుండి సర్వ దేవతలను పిలుచు ఋక్కులు, సామములు బయలుదేరి నవి. దానినుండి ఛందస్సులు, యజుస్సులు బయలుదేరినవి.

సర్వపుంసా మధ్యయన మధ్యయనాంతర పూర్వకం। సర్వే చయథైవ గురుణా అధీరం తథైవ అధి జిగాంసిరే। నపునః స్వాతంత్ర్యేణ కశ్చిదపి ప్రథమోఽధ్యేతా వేదానామ_స్తి యః కర్తాస్యా_త్తస్మా దపౌరుషేయాః

(పూ. మీమాంసా వ్యాఖ్య)

పురుషులందరకు అధ్యయనము ఇతరాధ్యయనమె పూర్వముగాఁ గలది. అన్నియు ఎట్లు గురువుచే చదువఁబడెనో అట్లే తెలిసికొనిరి. స్వతంత్రముగా కాదు. ఎవడు వేదములకు క_ర్తగానుఁడునో అట్టివాడు వేదాధ్యయనమందు లేడు. కనుక అవి అపౌరుషేయములు" (అని మీమాంస వ్యాఖ్య)

"యో బ్రహ్మణం విదధాతిపూర్వం యో_వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై"

ఎవఁడు పూర్వము బ్రహ్మమును కూర్చెనో యెవడు వేదములను పంపెనో అతనికి నమస్కారము అని.

ఏవం వా అరేఽస్య మహతో భూతస్య
నిశ్శ్వసితమేతత్, యదృగ్వేదో యజుర్వేదః
సామవేదోఽథర్వాంగిరసః" (శత. కా. 14-6-? బ్రా. 4-4 కం 10)

ఓసీ! మైత్రేయీ! ఈ ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వాంగిరసము. ఈ మహాభూతము (పరమాత్మ) యొక్క నిశ్వాసములు.

"తేభ్య_స్త ప్తేభ్య_స్త్రియో వేదా అజాయంత
అగ్నేరృగ్వేదో వాయోర్యజుర్వేదః
సూర్యాత్సామ వేదః" (శతప. కాం. 11-6-5)

ధ్యానించబడిన ఆ వానినుండి వేదములు బయలుదేరినవి. అగ్నినుండి ఋగ్వేదము, వాయుపునుండి యజుర్వేదము, సూర్యునినుండి సామవేదము

కలిగెను, అను సూక్తులనుబట్టి అవి అపౌరుషేయములని తెలియుచున్నది. ఇట్లు అగ్ని వాయు సూర్యపదములు అధిదేవతా పరములు. అనఁగ అగ్నికధి దేవత, వాయువున కధిదేవత, సూర్యునికధిదేవత యగు దేవతలనుండి వ్యక్తమైనవి అనిగాని అగ్ని వాయు సూర్యోపాసకులగు మహర్షులచే దర్శింపఁబడినవి అనిగాని చెప్పుకొనవచ్చును. కఠాదిపురుష చరణైః పఠం పఠయా ఉధీయమానా కఠశాఖా, ఇతి అభిధీయతే, కఠశాఖీయులచే చదువబడినది. కాన కఠశాఖ అని చెప్పబడినది. కాన అది అపౌరుషేయమే.

వేదములలోని కఠగార్గి ఆత్రేయి మొదలగు మానవనామములు కథ రూపముగా చెప్పబడిన వానిలోని కల్పిత నామములేగాని అసలు ఆ పురుషులున్న తరువాత చెప్పబడినవి కావు. వేదవాణి కల్పిత నామముల ద్వారా అఖ్యాయికలు చెప్పి మనుష్యులను సత్ప్రవర్తన గలవారిగా చేయుటకే.

"స్తుత్యర్థ మిహదేవానాం వేదః సృష్టః స్వయంభువా"

దేవతలను స్తుతించునవి మంత్రములు (భారతము 325)

దేవతలను స్తుతించుటకొఱకు వేదము స్వయంభువునిచే వేదము సృష్టింపబడెను అని భావము.

ఋగ్వేదాది విషయ వివరణము

ఋచస్తుతౌ అను ధాతువునుండి ఋక్ అను పదము ఏర్పడినది. అగ్ని ఇంద్రుడు మొదలైన అధిదేవతలను స్తుతించునవి గాన ఋక్కులనఁబడెను. అటువంటి ఋక్కులు గలది ఋగ్వేదము. యజపూజాయాం అను ధాతువునుండి యజుస్సు అను పదము ఏర్పడినది. దేవతలను దర్శపూర్ణ మాసాది యజ్ఞాదులద్వారా పూజించునవి యజుస్సులు. అవి గలది యజుర్వేదము. యజ్ఞాదులందు దేవతాపూజకై ఈ యజుస్సులు ఉపయోగింపబడును. సముగా ఉదాత్తానుదాత్తస్వరితాది స్వరములచే సరిగాఁ జక్కగా గానము చేయబడునవి సామములు. అవి గలది సామవేదము. అధర్వవేదము అనబడు వేదములో పైని చెప్పబడిన ఋక్కులు యజుస్సులు, సామములు గలిసి యున్నవి. అథర్వుడను ఋషి దర్శించిన మంత్రములుగూడఁ జాల యున్నవి గాన అథర్వవేదమనబడినది. అది వేరే వేదము కాదు. కాని అథర్వఋషి ద్రష్టమగుటచేత అథర్వవేదమని వేరుగా స్పష్టతకై వ్యవహరింపబడినది.

మంత్రములు

ఈ ఋక్కులను, యజస్సులను, సామములను మంత్రములందురు. "మననాత్ త్రాయతే యస్మాత్" మననము చేయుటవలన రక్షించునవి గాన మంత్రములని వ్యుత్పత్తి. వీనిని ఛందస్సులని కూడ అందురు. "ఛందాంసి ఛాదనాత్" ఉత్తమ భావములను కప్పునవి కనుక ఛందస్సులైనవి." అని యాస్కముని యనెను.

"మంత్రేభ్యోహి అధ్యాత్మాధిదైవతాధి యజ్ఞమంతారో మన్యంతే తన్మంత్రత్వం" మననము చేయు మంత్రములవల్ల అధ్యాత్మ అధిదైవత అధియజ్ఞ భావములు మననము చేయుబడుచున్నవి. యత్కామ ఋషిర్యస్యాం దేవతాయామార్థ పత్యమిచ్ఛన్ స్తుతిం ప్రయుంక్తే తద్దైవతః సమంత్రో భవతి. (యాస్కుడు) ఏ కోరికగల ఋషి ఏ దేవతనుగూర్చి ప్రయోజనమును గోరి స్తుతించునో ఆ మంత్రము ఆ దేవతకు సంబంధించినదగుచున్నది.

"సాక్షాత్కృత ధర్మాణో ఋషయోబభూవుః। తేఽవరేభ్య అసాక్షాత్కృత ధర్మేభ్య ఉపదేశేన మంత్రాన్ సంప్రదదుః"

ఋషులు ధర్మములను సాక్షాత్కారము చేసికొనిరి. వారు ధర్మములను సాక్షాత్కరింపఁజేసికొనని తక్కువవారికి ఉపదేశముల ద్వారా మంత్రములను ప్రసాదించిరి. (యాస్కముని)

వేదములు స్వతః ప్రమాణములు. అవి పరమేశ్వర నిశ్శ్వసితములు. కాన వానికవే ప్రమాణములు. వానికింకొక దానివల్లఁ ప్రామాణ్యము సిద్ధింప నక్కరలేదు. వీనినిబట్టి స్మృతి శాస్త్రములకు ఇతిహాసాదులకును ప్రామాణ్యము సిద్ధించును అని పూర్వులు చెప్పిరి.

వేదములర్థసహితముగా చదువవలెను.

"స్వాధ్యాయోఽధ్యేతవ్యః"

స్వాధ్యాయము అనఁగా వేదము చదువదగినది. అను సూక్తియు వేదప్రాశస్త్యమును దెలుపుచున్నది. "నిష్కారణో షడంగో వేదః అధ్యేతవ్యో జ్ఞేయశ్చ" కారణములు లేని (అనఁగా కారణములేవో సరిగా తెలిసికొనలేని) వేదములు, ఆఱు (శిక్ష కల్పము, వ్యాకరణము, నిరుక్తము, జ్యోతిషము, ఛందస్సు) అంగములతోఁ గూడినది దానిని చదువవలెను.

అర్థపూర్వకముగ తెలిసికొనవలెను.

వేదమును చదువనివాడు శూద్రుడె

యోఽనధీత్య ద్విజోవేద మన్యత్ర కురుతే శ్రమం
స సాన్వయశ్శూద్ర సమః పాత్రతాం నప్రపద్యతే।

ఏ ద్విజుడు వేదమును చదువక ఇతర విషయములందు పరిశ్రమ చేయునో వాడు శూద్రసముడై పాత్రతను పొందడు" అను సూక్తి వేదప్రాశస్త్యమును చెప్పుచున్నది.

"జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః"

పుట్టుకలో మనుష్యుడు శూద్రుండై పుట్టును. వేదకర్మ జ్ఞానాదులద్వారా రెండవ జన్మను అనంగ ద్విజత్వమును పొందును. పుట్టిన పిదప గురుకులమందు గురుముఖమున వేదాదులు చదివి ద్విజుండు కావలయును. గురుముఖా దనుశ్రూయతే ఇతి అనుశ్రవో వేదః" గురు ముఖముగా శుద్ధముగా సుస్వర యుక్తముగా చదువంబడును. కనుక వేదము "అనుశ్రవము" అని చెప్పబడెనని వాచస్పతి మిశ్రుడనెను. పూర్వము వేదములు స్వరయుక్తముగ గురుముఖమునుండి నేర్వబడినవి. సంహిత అగ్నిమీడే పురోహితం అన్నది అగ్నింఈడే పురోహితం అన్నది పదము అగ్నిం ఈడే, ఈడే పురోహితం పురోహితం అన్నది క్రమము. ఇది క్రమ జట ఘన అను భిన్నభిన్న ప్రక్రియలతో నేర్చుకొనంబడు చుండెను. ఉదాహరణములు వీనికి వివరముగా ముందు చూపబడును. గురుముఖమున స్వరయుక్తముగ నేర్చుకొనబడుచు పిదప అర్థము తెలిసికొనంబడు చుండెను. పాఠకాదుల యలసత్వమును బట్టి క్రమముగా వేదములు అర్థరహితముగాం జదువంబడుచుం జివరకు అర్థవిచారణ చేయకపోయినను పాఠమాత్రముచేతనే ఫలితము సిద్ధించునను నమ్మిక స్థితి కలిగినది. అర్థవిచారణకే జైమినిమహర్షి పూర్వమీమాంసను రచించెను. ఉవట సాయణాదులు వేదభాష్యములను రచించిరి. యాస్కముని నిరుక్తమును ప్రవచించెను. అర్థరహితముగాం జదువువారిని గూర్చి

"పాఠమాత్ర రతాన్ విప్రాన్ వాఙ్మాత్రేణాపి నార్చయేత్" అర్థము తెలిసికొనకుండ పాఠమాత్రము చేయువారిని మాటలచేతంగూడ అర్చింపరాదనుపై సూక్తిబయలు దేఱవలసి వచ్చినది. కనుకనే పూర్వ మీమాంసలో వేదము

లో అర్థము బోధించునది" అను అధికరణము చెప్పవలసి వచ్చినది. కాలక్రమములో వేదములు అసలేపోవు స్థితి రాకుండ స్వరము పోకుండఁజక్కఁగా గురు ముఖమున నేర్చుకొని యింతకాలముదాక వేదములను రక్షించిన వారిని అభినందింపక తప్పదు. అసలు వేదములే పోవునేమో అను భయముచే పారాయణ వలన ఫలము సిద్ధించునని పూర్వులు చెప్పుటలోని రహస్యము. పారాయణ చేయు వారు ఎప్పటికైనను అర్థము తెలిసికొనరా అనియు అర్థము తెలిసికొని వానిలోఁజెప్పబడిన వానిని చేయకుందురా అని తలచి చెప్పిన భావమును తెలియక పాఠ మాత్రముతోనే సంతృప్తి పొందు స్థితికి సంఘము దిగజారిపోయినది కనుకనే

"యథా ఖరశ్చందన భారవాహీ, భారస్యవేత్తా వహి చందనస్య
ఏవంహి శాస్త్రాణి బహూన్యధీత్య, చార్థేషుమూఢాః ఖరవ ద్వహంతి"

మంచి గంధపు చెక్కల బరువును మోయుగాడిద మంచి గందపుచెక్కల స్థితిని తెలియనట్లు చాల శాస్త్రములు చదివి అర్థము తెలియక మూఢులగుచున్నారు అను సూక్తిని చెప్పవలసి వచ్చినది. నిరుక్తములో యాస్కముని ఈ క్రింది విధముగా నానెను.

"స్థాణురయం భారహారః కిలా భూదధీత్య వేదం, న విజానాతియోఽర్థం, యోఽర్థజ్ఞః ఇత్ (ఏవ) సకలం భద్ర మశ్నుతే"

వేదమును జదివి ఎవఁడు అర్థమును తెలిసికొనఁడో, వాఁడు కేవలము బరువు మోసెడి యెద్దువంటి మొద్దె. అర్థమును తెలిసికొన్న వాఁడె సకల శుభమును పొందును."

"నాకమేతి జ్ఞానవిధూత పాప్మా"

అతడు జ్ఞానముచే పాపమును కడిగివేసికొని స్వర్గమును పొందును. "యద్గృహీత మవిజ్ఞాతం నిగదేనైవ శబ్ద్యతే" గురు ముఖమునుండి గ్రహించి తెలియఁబడనిదై శబ్దమంత్రముచేత ఉచ్చరింపఁబడుచున్నదో అది "అనగ్నావివశుష్కైధో న తత్ జ్వలతి కర్హిచిత్" (నిరుక్తము. 16–6–9) కట్టె ఎండినదైనను నిప్పులేనిచోట వేయఁబడి ఏ మాత్రము మండదు.

"యోహవా అవిదితార్షేయచ్ఛందో దైవతం బ్రాహ్మణ మంత్రేణ యాజ

యతి వా అధ్యాపయతి వా స్థాణుం వార్ఛతి గర్తం వా పద్యతే పాపీయాన్ భవతి" (తాండవ తలవకార శాఖలు) ఎవండైతే ఋషిదృష్టములైన మంత్రములు గల ఛందస్సు బ్రాహ్మణములు గల మంత్రములను అర్థయుక్తముగా తెలియండో యజ్ఞము చేయించునో వాడు మొద్దు. గర్తమును పొందును, పాపియగును."

ఏవం విదమేవాధ్వర్యుం కుర్వీత, న నేవం విదం; ఏవం విదమేవ హోతారం కుర్వీత, నానేవం విదం; ఏవం విదమే వోద్గాతార కుర్వీత నానేవం విదం; ఏవం విదమేవ బ్రాహ్మణం కుర్వీత నానేవం విదం" ఇట్లు వేదార్థము తెలిసిన అధ్వర్యునినె, హోతనె, ఉద్గాతనె బ్రాహ్మణునినె పెట్టుకొనవలయును. అర్థము తెలియనివానిని ఎపుడును పెట్టుకొనరాదు. (అని వాజసనేయ శాఖ)

"ఉభేకురుతో యశ్చైతదేవం యాశ్చన వేదయ దేవవిద్యయా కరోతి.... తదేవ వీర్యవత్తరం భవతి" తెలిసినవాండును తెలియనివాండు ఈ యిద్దఱు కర్మలు చేయుదురు, కాని ఏది తెలిసిచేయునో అదే వీర్యవత్తరమగును. కొందఱు మంత్రములు స్పష్టార్థములుగా లేవందురు. అది వేదాపరాధము కాదు. సరిగ తెలిసికొననివానిదే. దారిలోనున్న ఊతిని చూడక దానిమీంద పడినచో అది అజ్ఞాని యపరాధమె కాని ఊతియపరాధము కాదు" (యాస్క. 1-17-10 నిరుక్తము.)

"నాఽవైయాకరణాయ నాఽనుపసన్నాయ నా విదం విదేవా

వ్యాకరణ లక్షణములు తెలియనివానికిని, శ్రద్ధతో తెలిసికొనగోరి శిష్యుడై రానివానికి, ఈ నిరుక్తశాస్త్రము తెలియనివానికిని చెప్పరాదు.

విద్యాహవై బ్రాహ్మణమాజగామ. గోపాయమాం, శేవధిరస్మి వాగ్దేవత బ్రహ్మవేత్తను సమీపించి, నన్ను రక్షింపుము నేను నిధిని అనెను.

అసూయకాయానృజవేఽయతాయ న బ్రూయాః వీర్యవతీ తథాస్యామ్. నీవు అసూయకలవానికిని ఋజుత్వము లేనివానికిని నియమము పాలించని వానికిని చెప్పకుము. అట్లయినపుడే నేను వీర్యవంతురాల నపుడును అని. సత్యముచెప్పిన సత్యకాముని గురువు నీవు బ్రాహ్మణుడవనెను.

ఋక్, పాదబద్ధా, గీతంతుసామ, గద్యం యజుర్మంత్రః, ఋగ్వేదము పద్యరూపముగాన పాదములుండును. సామగాన రూపమైనది యజుస్సు గద్య రూపము.

"ఏక వింశ త్యధ్వయు క్తమృగ్వేద మృషయో విదుః
సహస్రాధ్వా సామవేదో యజురేక శతాధ్వకం
నవాధ్వాథర్వణోఽన్యేతు ప్రాహుః
పంచదశాధ్వకం."

ఋగ్వేదము ఇరవై యొక్క శాఖలుగలది సామవేదము వేయిశాఖలు గలది యజుర్వేదము నూటఒక్క శాఖలుగలది అథర్వవేదము తొమ్మిదిశాఖలు గలది కొందఱు పదునైదు శాఖలుగలది అందురు. వేదవిషయ విభాగము—

వేదములు సంహితలు బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు అని విషయ విభాగమును బట్టి విభజింపఁబడినవి. సంహితలు అగ్నివరుణేంద్రాది స్తోత్రాది పదములు, బ్రాహ్మణములు దర్శపూర్ణమాసాది యాగాది కర్మ బోధకములు ఆరణ్యకములు ఉపాసనాధి పరములు, ఉపనిషత్తులు అధ్యాత్మ జ్ఞానబోధకములు.

సంహితలు పద, క్రమ, జటా మాలాది రూపముగ గురుముఖమునుండి చెప్పుకొనఁబడెను.

జటామాలా శిఖారేఖా, ధ్వజోదండోరథో ఘనః
అష్టౌ వికృతయః ప్రోక్తాః క్రమపూర్వా మనీషిభిః

క్రమము, జట, మాల, శిఖ. రేఖ ధ్వజము, దండము రథము, ఘనము అని ఎనిమిది సంహితా పాఠములోని పద్ధతులు. వానిని వికృతులందురు. వానిలో జట, దండము అనునవి ముఖ్యములు. ఈ రెండిటిని బట్టి ఇతర వికృతులు వచ్చును. అట్లే వానిని రేఖ, ధ్వజము ననుసరించు ఘనపాఠము జటా దండములను అనుసరించును.

పదక్రమ విశేషజ్ఞాః వర్ణక్రమ విచక్షణాః
స్వరమాత్రా విశేషజ్ఞాః గచ్ఛేయురార్య సంపదం

సంహితాపాఠతః పుణ్యం ద్విగుణం పద పాఠతః
త్రిగుణం క్రమపాఠేన జటా పాఠేన షడ్గుణం (వరాహ పురాణము)

పదక్రమ, వర్ణక్రమ విచక్షణులు స్వరమాత్రాభిజ్ఞులు ఆర్యసంపదను పొందుదురు, సంహితా పాఠమువల్ల పుణ్యమును, పదపాఠమువల్ల రెట్టింపు పుణ్యమును క్రమపాఠమువల్ల మూడురెట్లు పుణ్యము జటాపాఠముచేత ఆరురెట్లు పుణ్యము వచ్చును. (వీని వివరముచివర చూపబడును.)

విహితా స్యాననుష్ఠానా న్నిందితస్య చ సేవనాత్
అనిగ్రహాచ్చేంద్రియాణాం నరః పతనమృచ్ఛతి (యాజ్ఞవల్క్య)

వేదవిహిత కర్మలననుష్ఠింపక పోవుటవలనను నింద్యకర్మలు చేయుట వలనను ఇంద్రియములను నిగ్రహింపకపోవుటవలనను నరుడు పతితుడగును.

ఋగ్యజుస్సామాథర్వణ విభాగమును సంహితలు బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు అను విభాగమును చేసినవాఁడు కనుక బాదరాయణునికి వేదవ్యాసుడను పేరు వచ్చెను.

విద్యలు – ఋగ్వేదము – ఋక్కులు

మన ప్రాచీనవిద్యలు పదునాలుగు 1 ఋగ్వేదము, 2 యజుర్వేదము, 3 సామవేదము, 4 అథర్వవేదము. ఈ వేదములు నాలుగు. వేదాంగములారు (శిక్ష, కల్పము, జ్యోతిషము, వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు) పది, 11 పురాణములు, 12 న్యాయము, 13 మీమాంస, 14 ధర్మశాస్త్రము అని. మిగిలినవి పై పదునాలుగింటిలో అంతర్భవించును.

1 శిక్ష– అక్షరోచ్చారణ విషయమును, ఉదాత్తానుదాత్తస్వరితములనెడి స్వరములను తెలుపును. ఇది పాణినిమునిచేఁ జెప్పబడినది.

2 వ్యాకరణము– శబ్దముల సాధుత్వా సాధుత్వములను తెలుపును. పాణిని వరరుచి పతంజలి మహర్షులు వ్యాకరణ కర్తలు.

3 నిరుక్తము– వైదికపదములకు వ్యుత్పత్త్యర్థము. వేదపదనిఘంటువు. మంత్రముల విషయము. దేవతల కృత్యాదులు తెలుపును. దీనిని యాస్కముని రచించెను. దుర్గాచార్యాదులు వ్యాఖాతలు.

4 ఛందస్సు- పద్యలక్షణములుగలది గాయత్ర్యాదుల ఛందో విషయములను తెలుపును. దీనికర్త పింగళుడు.

5 జ్యోతిషము- వైదికయజ్ఞాదుల కాలనిరూపణము చేయునది. దీనికి గర్గాదులు కర్తలు.

6 కల్పము- వైదికకర్మలు ఎట్లు చేయవలెనో తెలుపునది. హోతచేయు పనులను అశ్వలాయనాది శ్రౌతసూత్రములు, అధ్వర్యువుచేయవలసినవి బోధాయనాపస్తంబాదుల శ్రౌత సూత్రములు. ఉద్గాతచేయు పనులను లాట్యాయనద్రాహ్యాయణాది శ్రౌతసూత్రములు తెలుపును.

ఋగ్వేదములోని ఋక్కులను గూర్చి చెప్పుచు నిరుక్తకారుండైన యాస్కమహాముని యిట్లనెను.

"యత్కామ ఋషిర్యస్యాం దేవతాయా మార్థపత్య మిచ్ఛన్ స్తుతింప్రయుంక్తే తద్దైవతః సమంత్రో భవతి" ఏ కోరిక గలిగిన ఋషి ఏ దేవతయందు "ఎవడు ఈ యర్థమునకు ప్రయోజనమునకు ఆధిపత్యమును ప్రభుత్వము కోరుచు ఏ స్తుతినిచేయుదునో" ఆ స్తుతిగలమంత్రము ఆ దైవతముగలదగును అని, ఇంకను ఆ దేవతలను గురించి విస్తరించి యాస్కుడు ఇట్లు చెప్పెను.

దేవతలెందరు

"తిస్రఏవ దేవతాఇతి నైరుక్తాః అగ్నిః పృథివీస్థానో వాయుర్వేంద్రోవా అంతరిక్ష స్థానః, సూర్యోద్యుస్థానః" ఇతి.

నిరుక్తకారులు "ముగ్గురే దేవతలు" అని యందురు. అందు అగ్నికి భూమి స్థానము, వాయువునకుగాని, వర్షాదిదేవతయైన యింద్రునికిగాని భూమి పైభాగము స్థానము. సూర్యునికి దివము ఆకాశము స్థానము. అగ్ని మొదలగునవి జడములుకావు అధిదేవతలు. ప్రపంచమునకు భగవంతుడు అధిదేవతయైనట్లు అగ్ని మొదలగువానికి అధిపతులగువారె అధిదేవతలు.

ఏకస్యాత్మనోఽన్యేదేవాః ప్రత్యంగాని భవంతి (నిరుక్త. దైవతము 7) ఒక ఆత్మకు ఇతరదేవతలు అంగములవంటివారు. దేవతలు మహాభాగ్యముగలవారు కనుక ప్రకృతినిబట్టియు ప్రకృతిసతిశించిన స్థితినిబట్టియు చేతనాచేతన వికరణధర్మముగలవారుగాన తన యాత్మను అనేక విధవికారములు గలుగునట్లు చేసికొందురు. ఒకరికొకరు అంగములుగా గూడనుందురు. అగ్ని ఇంద్రుడు

సూర్యుడు పరస్పరము ఒకరినొకరు స్తుతించుకొందురు. అంగములను అపేక్షించక ప్రత్యంగములుండవు. కనుక అగ్నీంద్ర సూర్యాత్మకమైన దేవతాత్మకు జాతవేదుడు వాయువు భగుడు మొదలగువారు ప్రత్యంగములు శకునులు మొదలగునవి కూడ ప్రత్యంగములు. ఆయా గొప్ప యుత్తమ అగ్నీంద్ర సూర్యాద్యంగ ప్రత్యంగభావముచే వ్యూహము ననుభవించుచు ఒక్కడైనను అనేక విధములుగా స్తుతింపబడును. దేవతలు మహాభాగ్య యుక్తులనుటచేత సర్వనామములచే స్తుతింపబడుదురు. వారు ఇతరేతరజన్మలకు కారణమై ఒకరి కొకరు ప్రకృతులుగాను, వికృతులుగాను కాగలరు. మనుష్యులలో తండ్రివల్ల ననే పుత్రుడు కలుగును. దేవతలలో అట్లుగాదు. తేజోరూపుడైన అగ్నినుండి సూర్యుడును, సూర్యునినుండి అగ్నియును శక్తిరూపిణియగు నదితినుండి దక్షుడు శక్తుడైన దక్షునినుండి అదితియుకలుగును. వారు సర్వశక్తిమంతులు కర్మఫల సిద్ధికొఱకు లోకమునను గ్రహించుటచే అగ్నివాయు సూర్యులు అగుదురు. తమ యాత్మయే కార్యమును కారణమునుఅగును. ఆత్మనుండి అన్నియు నగుచుండును. ఆత్మయే వీరికి రథము, ఆయుధము, బాణములు అన్నియు. వీరు మహాభాగ్యము ఐశ్వర్యముగలవారుగాన వారొక్కరే అనుకొన్నను అన్నిరూపములు గలవారు కాగలరు. (నిరుక్తము దైవతకాండము 1-7-5- 0, 1 12, 13, 14, 15,)

"ప్రజాపతిస్త్రీన్ మహిమ్నో ఒసృజత అగ్నిం వాయుం సూర్యం" ఇతి (శ్రుతిః) ప్రజాపతి మూడు మహిమలనుండి అగ్నిని, వాయువును, సూర్యుని సృజించెను.

"తాసాంమహాభాగ్యా దేవైకస్యా అతి బహూని
నామధేయాని భవంతి అపి కర్మ పృథక్త్వాత్"

ఆ దేవతలు మహాభాగ్యముకలవారు గనుక ముగ్గురన్నను అనేక నామములు అనేక కర్మలనుబట్టి కలుగును. తమ్ము అనేకముగా విభజించుకొని అన్నియు చేయగలరు. (నిరుక్త 7-5-4)

"ఇంద్రం మిత్రం వరుణమగ్ని మాహురథదివ్యః సుపర్ణో గరుత్మాన్ ఏకం సత్ విప్రాబహుధా వదంతి అగ్నింయమం మాతరిశ్వానమాహుః" (ఋగ్వేదం 2, 3, 22, 6) ఇంద్రునిగా మిత్రునిగా వరుణునిగా అందురు. అతడు దివ్యుడు సుపర్ణుడు గరుత్మంతుడు ఒకనినె విప్రులు అగ్నినిగాను యమునిగాను వాయువుగాను చెప్పుదురు.

ఆ ఋక్కులను గురించి యాస్కముని యిట్లనెను.

ఋక్కులెన్ని విధములు

"తాస్త్రివిధా ఋచః, పరోక్ష కృతాః, ప్రత్యక్ష కృతాః ఆధ్యాత్మిక్యశ్చ" ఆ ఋక్కులు మూఁడు విధములై యున్నవి. ఒకటి పరోక్షముగఁ జేయఁబడినవి. రెండు దేవతలను ప్రత్యక్షముచేసికొని చేయఁబడినవి. మూఁడు అధ్యాత్మ విషయములను దెలుపునవి.

తత్ర పరోక్షకృతాః సర్వాభిర్నామ విభక్తిభిర్యుజ్యంతే ప్రథమ పురుషైశ్చాఖ్యాతస్య" అందు పరోక్ష కృత ఋక్కులు అన్ని సుబంత పదములచేత అనఁగా అన్ని విభక్తులచేతను ఆఖ్యాత అనఁగా తిఙంత క్రియా పదములోని ప్రథమ పురుషలచేతఁ గూడియుండును. అని. ఇంక ఆ విభక్తులు గల ఋక్కులు ఈ క్రింది విధముగా యాస్కునిచే నుదాహరింపఁబడినవి.

పరోక్ష కృతఋక్కులు

ఇంద్రో దివ ఇంద్ర ఈశే పృథివ్యాః। ఇంద్రో అపా మింద్ర ఇత్పర్వతానాం, ఇంద్రో వృధా మింద్ర ఇన్మేధిరాణా మింద్రః క్షేమే యోగే హవ్య ఇంద్రః" (ఋ. సం. 8–4–15–5)

ఇంద్రుఁడు దివమునకుఁ బృథివికి ఈశుఁడనుచున్నాఁడు. ఇంద్రుఁడు నీళ్ళకు ఇంద్రుఁడె పర్వతములకు అనఁగా మేఘములకు (పర్వతములు-మేఘములు వైదికనిఘం. 1-10-9) ఇంద్రుఁడు వృద్ధిపొందిన పంచభూతములకు, ఇంద్రుఁడె మేధగలవారికి, ఇంద్రుఁడే క్షేమమందు యోగమందు (ప్రభువగుచున్నాఁడు) ఆహ్వానింపఁదగినవాఁడు. ఈ ఋక్కు ప్రథమా విభక్త్యంతము. ద్వితీయా విభక్తిలో–అగ్ని మీళే, పురోహితం యజ్ఞస్య దేవ మృత్విజం హోతారం రత్నధాతమం. (ఋ. 1, 1, 1, 1.) యజ్ఞమునకుఁ బురోహితుఁడును, దేవుఁడును, ఋత్విక్కును, దేవతలను ఆహ్వానించువాఁడును రత్నములను (రమణీయ వస్తువులను) ధరించువారిలో శ్రేష్ఠుఁడునైన అగ్నిని స్తుతించుచున్నాను. ఇట అగ్నిం అని ద్వితీయా విభక్త్యంతము.

ఇంకొక యుదా:- ఇంద్ర మిద్గాథినో బృహత్ ఇంద్ర మర్కేభి రర్కిణః ఇంద్రం వాణీ రనూషత" (ఋ. 1-1-12-1) ఇంద్రునినె ఓ గాథులారా! (సామగాన కర్తలగు నుద్గాతలార!) బృహత్సామచేతను, ఇంద్రుని అర్కములచేతను (ఋక్కులచేతను) అర్కులారా! (ఋక్కులుగల హోతలార!) వాణులచేత (యజుర్వాక్కులచేతను) అనుసరించి స్తుతింపుడు. ఇక్కడఁ గూడ ఇంద్రం ఇంద్రం అనునది ద్వితీయాంతము.

తృతీయ కుదా:- ఇంద్రే ణైతే గృత్యవో వేవిషాణాః" (ఋ. 5-2-26-5)

చతుర్థికదా:- ఇంద్రాయ సామగాయత (ఋ. 6. 7. 1. 1) ఇంద్రుని కొఱకు సామమును గానము చేయుఁడు.

పంచమికుదా:- నేంద్రా దృతే పవతే ధామ కించన (ఋ. 7. 2-22-1) ఇంద్రు నుండి విడిచి (ప్రాతస్సవ నాదులతో) ఏస్థానముగూడ వెళ్ళదు.

షష్ఠికుదా:- "ఇంద్రస్యను వీర్యాణి ప్రవోచం (ఋ. సం 1. 2. 36. 1) ఇంద్రునియొక్క వీర్యములను శీఘ్రముగా నెక్కువ చెప్పుచున్నాను.

సప్తమి కుదా:- "ఇంద్రే కామా అయంసతే" ఇంద్రునియందు కోరికలు నిబద్ధమై యున్నవి.

ప్రత్యక్షకృత ఋక్కులు- ఇంక ప్రత్యక్షకృతములైన ఋక్కులు మధ్యమ పురుషక్రియులు గలిగి త్వం (నీవు) అను సర్వనామముచేఁ జెప్పఁబడినవి.

" త్వమింద్ర బలా దధి (ఋ. సం. 8-8-1.-2)"
నీవు ఇంద్రా! బలమువల్ల అధికుఁడవై యుంటివి.
"వి న ఇంద్ర మృధో జహి (ఋ. 8-8-10-4)
విశేషముగా మా యొక్క శత్రులను ఇంద్రా! నశింపఁజేయుము.

మఱియు ప్రత్యక్ష కృతములైన ఋక్కులను గూర్చి స్తోత్రము చేయువారుందురు. పరోక్షకృత ఋక్కులు స్తుతింపఁదగి యుండును.

"మాచిదన్య ద్వి శంసత" (ఋ, 5-7-20-1.)
(ఓ సఖులారా! ఇంద్రస్తోత్రము కంటె) అన్యస్తోత్రమును వివిధముగా శంసింకుఁడు.

"కణ్వా అభి ప్రగాయత" (ఋ. 1-3-12-1)

ఓ కణ్వశాఖులారా అంతటను ప్రగానము చేయుఁడు.
"ప్ర ప్రేత కుశికాశ్చేత యధ్వం" (ఋ. 3-3-21-1)
ఓ కుశిక గోత్రులారా! దగ్గరకు రండు తెలిసికొనుఁడు.

ఆధ్యాత్మిక ఋక్కులు

మఱి యింక ఆధ్యాత్మిక ఋక్కులు ఉత్తమ పురుష క్రియను గూడి యుండును. 'అహం' నేను అను సర్వనామముతో సంబంధము గలిసి యుండును.

ఉదా:- అహం భువం వసునః పూర్వ్యస్పతి
రహంధనాని సంజయామి శశ్వతః (ఋ 8-1-5-1)

నేను (ఇంద్రుఁడను) ధనమునకు ముఖ్యమైన ప్రభువును, నేను శత్రు సంబంధియగు ధనములను కూడ జయింతును.

ఇతివా ఇతిమే మనో గా మశ్వం సమయామితి
కు విత్ సోమస్య అపామితి (ఋ. 8-6-2 -1)
ఇట్లని నామవస్సు గోవును గుఱ్ఱమును ఇచ్చెదను.
చాల సార్లు నేను సోమము త్రాగితిని.

అహం రుద్రేభిర్వసుభిశ్చరామ్యహ మాదిత్యైరుత
విశ్వేదేవైః అహం మిత్రా వరుణోభా బిభర్మ్య మహ మింద్రాగ్నీ
అహ మశ్వినోభా. (ఋ 8-7-'1-1)

"నేను ఏకాదశ రుద్రరూపముగా అష్టవసువుల రూపముగాఁ జరింతును. ఆదిత్యరూపముగా విశ్వదేవ రూపముగాఁ జరింతును. నేను మిత్రావరుణు లిద్దఱను భరింతును. ఇంద్రాగ్నులను భరింతును."

అగ్న్యా వాయ్వాదులు జడములు కావు

ఈ విధముగా పరోక్ష కృతములైన ఋక్కులును, ప్రత్యక్ష కృతఋక్కులును అధికముగా నున్నవి. ఆధ్యాత్మికములు స్వల్పములు. స్తుతులతోపాటు ఆశీరాదులును ఋక్కులందు చెప్పఁబడినవి. ఆధునికులీ విషయములో ఈ ఋగాదులన్నిటిలోను అగ్న్యాది జడములనుద్దేశించి స్తుతించుటయు వానిని

సంబోధించియు సోమపానాదులకై ఆహ్వానించుటయుఁ జెప్పఁబడినది గదా. ఇట్లు స్తుత్యాదులు చేతనముల విషయమై యుక్తముగాని జడముల విషయమై చేయుట సంభవించుట యెట్లు? ఇది యున్మత్తాదుల పనులుగావా అని యందురు.

అగ్న్యాదులందు దేవుఁడు నిగూఢముగా నున్నాఁడు

ఈ విషయమును గూర్చి పరిశీలింతము. అసలు భారతీయ ఋషుల దార్శనికుల సిద్ధాంతము సర్వము బ్రహ్మమయమని, ఆత్మమయమనియుఁ చైతన్యమయము కానిది లేదనియు సర్వం ఖల్విదం బ్రహ్మ, ఇదంతయు బ్రహ్మమె అను నుపనిషన్మహా వాక్యమీ సంగతిని తెలుపుచున్నది. "ఈశా వాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్" మాఋచున్న యీ జగత్తంతయు ఈశునిచే వ్యాప్యమై యున్నది.

"యోదేవోఽగ్నౌ యోఽప్సుయో విశ్వంభువన మావివేశ
యఓషధీషుయోవనస్పతిషు తస్మై దేవాయ నమో నమః
(శ్వేతాశ్వతరోపనిషత్. 2-17)

ఏ దేవుఁడు అగ్నియందు, ఏ దేవుఁడు నీళ్ళలోను సమస్త భువనమును ఆవేశించి యుండెనో ఎవఁడు ఓషధులందు వనస్పతులందు ఉండెనో ఆ దేవునికి నమస్కారము నమస్కారము" అనియు శేతాశ్వరోపనిషత్తు చెప్పుచున్నది. దీనినిబట్టి అగ్న్యాదులందున్న దేవుని స్తుతించినట్లును అట్టి దేవుని పిలిచినట్లును భావింపవచ్చును. లేక దేవుడు నిండియున్న యగ్న్యాదులును దేవతా స్వరూపములె చైతన్యములె గాన వానిని స్తుతించుట ఆహ్వానించుట యుక్తమె అనియును మనము భావింపవచ్చును. మనకు భౌతికేంద్రియములకుఁ గనిపింపని పరమేశ్వరుని గూడ నిట్లే పిలుచుచు మన కోరికలు తీర్చుమని, రక్షింపమని కోరుచున్నాము గదా.

జడములుగా, దోచు మన శరీరములు గూడ ఆత్మతో నిండి యుండుటచే అవి చైతన్యములుగాఁ దోచు నట్టి పరమేశ్వరాధిష్ఠితములగు భూమ్యాదులును చైతన్యములె. వాని నట్లు తలచి పూజాదులలో సమర్పించుట యుక్తమె.

"ద్వేవావ బ్రహ్మణే రూపే మూర్తంచాఽమూర్తంచ
మర్త్యం చామృతంచ స్థితంచ యచ్చ సచ్చత్యచ్చ, (బృ. 10–2)

బ్రహ్మకు రెండు రూపములు గలవు. మూర్తిగలది మూర్తి లేనిది అని మర్త్యము అమృతము. ఉన్నదియు అది యిదియంతయు బ్రహ్మమే అని దీనిని బట్టి మనము దేనిని జడములనుకొనుచున్నామో అవి జడములు కావని యు వానిలోని నిగూఢమై యున్న దైవ తత్త్వమును దెలిసికొనలేకున్నామని తేలు చున్నది. మంత్ర ద్రష్టలగు ఋషులు అగ్న్యాదులందున్న దైవ తత్త్వములను సాక్షాత్కారము చేసికొని వానితో బ్రత్యక్షముగా మానవులతో మాటాడుచున్నట్లు–మాటాడి తత్ఫలితములను బొందిరి.

వేదములు సుస్వరముగా నేల చదువవలెను?
అవిఏల ఫలించుటలేదు?

మంత్రో హీనః స్వరతో వర్ణతోవా మిథ్యాప్రయుక్తో నతదర్థమాహ
సవాగ్వజ్రో యజమానం హినస్తి యథేంద్ర శత్రుః స్వరతోఽపరాధాత్,

మంత్రము స్వరమునుబట్టిగాని వర్ణమును బట్టి గాని సరిగా ప్రయోగింపఁబడకపోయినందువల్ల దానియర్థమును సరిగాఁజెప్పలేదు. అట్లు చెప్పనందువల్ల ఆ అశుద్ధమైన వాక్కు అనెడి వజ్రాయుధము యజమానుని చంపును. ఎట్లనగా, ఇంద్రశత్రువు అను పదము ఋత్విక్కుయొక్క స్వరాపరాధము వల్ల అనిష్టము జరగెను. "ఇంద్రశత్రుర్వర్ధస్వ" ఇంద్రుని శమింపఁజేయు వాఁడవై వృద్ధిపొందుము అను భావముతో నింద్రుని జంపునట్టి పుత్రుని వృత్రుడనువానిని గొనుటకై త్వష్ట ఆభిచారిక యాగమును జేసెను. కాని యిక్కడ ఇంద్ర శత్రుశబ్దములో తత్పురుష సమాసమునుబట్టి అంత్యోదాత్త స్వరను పల్కుటకు బదులు ప్రమాదముచే ఆద్యుదాత్తస్వరము పలుకఁబడెను. అపుడు పూర్వపద ప్రకృతి స్వరముచే శమింపఁజేయువాఁడుగాఁ గల ఇంద్రుడవై వర్ధిల్లుము, అను బహువ్రీహ్యర్థము వచ్చినది. అప్పుడు ఇంద్రుఁడె హింసకుఁడయ్యెను. అని యోగదర్శన ద్రష్టయు మహాభాష్య కర్తయునైన అంతటి పతంజలి యుదాహరించెను. అనఁగా మంత్రములలోఁ జెప్పబడినదిట్లు సరిగా జరగెను. నేఁడు మనము మంత్రములకు చింతకాయలు రాలునా అని పరిహాసముతో మంత్రములను నిందించు స్థితికి వచ్చితిమి. పతంజలి అట్లు ఉదా

హరించుటనుబట్టి సరిగా మననము చేయుటచే మంత్రములు మనలను రక్షించుట యన్నది ప్రత్యక్ష విషయముగా అప్పటి మహర్షుల యనుభవములో నున్నట్లు స్పష్టమగుచున్నది. సరే సరిగాఁ జేయనప్పుడు ఫలింపలేదనుటలో అయుక్తమే మున్నది. ఇంతకు మనము పైవానిని బట్టి గ్రహింపవలసిన దేమనఁగా మంత్రములు నేఁడు ఫలింపకపోవుటలో మనదే దోషమని తేలుచున్నది.

ఋషులు మంత్రద్రష్టలు

కనుక మంత్రద్రష్టలు అగ్ని మొదలగువానితో ప్రత్యక్షముగా మాటాడినట్లు ఋక్కులు మనకుఁ దెలుపుచున్నవి. అట్టి ఋక్కులు ఉన్మత్తభాషితములు గావనియు సర్వపదార్థములలో దైవత్వములను ప్రత్యక్షముగా జూచిన మన పూర్వ మహర్షుల మహత్త్వమును దెలిసికొని మనమును ఆ దైవతమహత్త్వమును దెలిసికొని వారి కృపకుఁ బాత్రులము గావలెననియు గ్రహింపవలసియున్నది.

ఈ దృష్టితోఁ జూచినచో మనకు ఋగ్వేదాది విషయముల గొప్పదనము తెలియును. కనుకనే దేవతలను యజ్ఞభుజులని యందురు. వారు యజ్ఞములందలి యాహుతులచే (ఆహ్వానములచే) అచ్చటి యాగశాలలకు వచ్చి యజ్ఞభాగములను గ్రహింతురు. రామాయణములో దశరథుఁడు పుత్రకామేష్టి యాగము చేసినపుడు యజ్ఞభాగములను గ్రహించుటకు దేవతలు వచ్చి రావణునివల్ల కలుగు బాధలను బ్రహ్మతోను, విష్ణువుతోను జెప్పుకొనుటయు వాస్తవిక విషయములని మనకుఁదెలియును.

దేవతలు నైవేద్యములు తినరు.

సరే ఆ వచ్చిన దేవతలు మనమర్పించు నైవేద్యములను గ్రహింపరేమి అని సందేహము గలుగవచ్చును. "న వై దేవా అశ్నంతి న పిబంత్యేత దేవామృతం దృష్ట్వా తృప్యంతి" (ఛాందో 3-6)
దేవతలు భుజింపరు త్రాగరు. ఈ నైవేద్యరూపమైన యమృతమును చూచి తృప్తి పొందుదురు." అని ఛాందోగ్యము చెప్పుచున్నది. అనఁగా మనమర్పించునవి వారు తినకయె చూచియె తృప్తి పొందుదురని భావము. మనము

చేయునవి చూతురు, విందురు. కాని మనము చేయు సద సత్కార్యములకుఁ గోపపడక, సంతోషింపక మన కార్యములకుఁ దగిన ఫలితములే యిచ్చెదరని మనము గ్రహింపవలెను. వారు సమవర్తులు, పక్షపాత రహితులు, కృపామయులు.

అగ్నినా రయి మశ్నవత్ పోష మేవ దివే దివే య శసం వీరవత్తమం (ఋ. 1-1-:-3)

అగ్నిచేత మానవుఁడన్నము, ధనము పొందుచున్నాఁడు. పుష్టిని గీర్తిని అతి వీర్యమును రోజురోజు పొందుచున్నాఁడు. అను ఋక్కులో అగ్నివల్ల మానవుడెట్టి గొప్పఁదనము పొందఁగలఁడో చెప్పఁబడినది. అగ్ని అంతటివాఁడు అగ్నిని గురించి చెప్పుచు "అగ్నిర్ముఖం ప్రథమో దేవతానాం" (ఐ. బ్రా. 1-4) అగ్ని దేవతలకు ముఖమని దేవతలలో మొదటివాఁడని ఐతరేయబ్రాహ్మణము చెప్పుచున్నది. "ఏకం సద్విప్రా బహుధా వదం త్యగ్నిం యమం మాతరిశ్వానమాహుః" (ఋ 1- 64-46) ఆ యొక్క వస్తువునే (పరమాత్మనే) విప్రులు అనేక విధములుగాఁ జెప్పుదురు. ఆ పరమాత్మనే అగ్నినిగాను, యముని గాను, వాయువుగాను జెప్పుదురు, అని ఋక్కు చెప్పుచున్నది. "అయంవావ అగ్నిః ప్రజాః ప్రజాపతిశ్చ" (శత. 6-1-2-42) ఈ యగ్నియె ప్రజలును ప్రజాపతియు" అని శతపథ బ్రాహ్మణము. అగ్ని పదమునకు అగ్రేనయతి అగ్రమందు నడుపువాఁడు ఈశ్వరుఁడు అగ్నిదేవుఁడును" అని దానికి వ్యుత్పత్తియు చెప్పుదురు. ఇట్లు అగ్నిలో నిండియున్న దేవత్వమును మన ఋగ్వేదము గీర్తించినది. మన ఋషులు ఆ యగ్నిని దర్శించి స్తుతించిరి. మన వంటి సామాన్య మానవులము అగ్నిని దైవముగా దర్శించకపోయినను అగ్నిని ఆ తేజస్సును మన నిత్యజీవితములో జడముగాఁ దలఁచినను అది సర్వకార్య దక్షమైనదిగాను అది లేకపోయినచో ప్రపంచమంతయు శూన్యమై అంధకార బంధురమైనదిగా మనమును అనుభవములో జూచుచున్నాము. అట్టి సర్వ కార్య దక్షమైన యగ్నిని జడమని మనము దైవముగాఁ దలఁచకపోవుటలో మన యజ్ఞానమే కారణమని చివరకు నొప్పుకొనక తప్పదు.

"ఓం తత్సత్పరమాత్మనే నమః, ఓం శం వరుణః, శంనో భవత్వర్యమా. శంన ఇంద్రో బృహస్పతిః, శంనో విష్ణుగురు క్రమః, నమో బ్రహ్మణే, నమస్తే

వాయోత్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి. త్వామే న ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి. ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి. తన్మా మవతు. తద్వక్తార మవతు అవ మమాం అవతు వక్తారం. ఓం శాంతిః శాంతిః శాంతిః" ఓంకార స్వరూపమైన పరమాత్మకు నమస్కారము. ఓంకార స్వరూపుఁడైన వరుణుఁడు మాకు శుభ మిచ్చుఁగాక. మాకు అర్యముఁడు (సూర్యుడు) శుభమిచ్చుఁగాక. ఇంద్రుఁడు బృహస్పతియు మాకు శుభమిచ్చెదరు గాక. ఊరు విక్రమముగల విష్ణువు మాకు శుభమిచ్చుఁగాక. బ్రహ్మమునకు నమస్కారము. ఓ వాయువా! నీకు నమస్కారము. నీవే ప్రత్యక్షమైన బ్రహ్మవు. నిన్నే ప్రత్యక్షమైన బ్రహ్మనుగా చెప్పెదను. ఋతమును (ఆచరణమైన సత్యమును) పలుకుదును. సత్యమును పలుకుదును. అది నన్ను రక్షించునుగాక. అది సత్యము పలుకువానిని రక్షించు గాక. నన్ను రక్షించుఁగాక. సత్యము పలుకువానిని రక్షించునుగాక. ఓం శాంతి శాంతి శాంతి గలుగుఁగాక." అని మహర్షులు శాంతిమంత్రమును గీర్తించిరి. అందు ప్రాణధారకమైన వాయువును పరమాత్మగాఁ గీర్తించిరి. దానిని మనము జడమనుకొన్నను అది మనకు ప్రాణప్రదమై యున్నదే. జడమైన మన శరీరమునకు ప్రాణమిచ్చునట్టి వాయువును జడముగాఁ దలఁచు మన యజ్ఞానమె వెల్లడియగుచున్నది. అందుకనే మన మహర్షులు అగ్న్యాదులను జడమనుకొను మన యజ్ఞానమును పోగొట్టుటకును అగ్నిని వాయువును అన్న ప్పుడీ అగ్నిలోనున్న యధిదేవతను వాయ్వాదులందున్న యధిదేవతనుగాఁ జెప్పినారు. ఋగ్వేదము అగ్నీంద్రాదులను స్తుతింపఁగా యజుర్వేదము యజు స్సులచే (పూజాదులను దెలుపు మంత్రములచే) యజించినది పూజించినది. ఆ పూజయే యజ్ఞమైనది. అగ్న్యాదులను సామవేదము వారి గుణగణాలను గానము చేసినది. అథర్వవేదము మన శుభములకు మార్గము చూపినది.

యజుర్వేదము

"ఇషే త్వో (త్వా-ఊ) ర్జే త్వా" (యజు. 1-1-1-1)

(ఓ మోదుగు కొమ్మా) అన్నముకొఱకు నిన్ను బలమునకు నిన్ను (నఱకు చున్నాను.) మోదుగుచెట్టులో గర్భితమైన అన్నబలాది శక్తులఁజూపి యజుస్సు అగ్న్యాదులను పూజలకు బాహ్యరూపమైన యజ్ఞముచేఁ బూజించుచున్నది. "వాయవః స్థో (స్థ-ఉ) పాయవః స్థ" (ఓ గోవత్సములారా! మీరు లేగడ్డఁ

దినుటకు మీ తల్లుల దగ్గరనుండి వనమునకు) వెళ్ళుఁడు. మఱలఁ దిరిగి (యింటికి) రండు. అగ్నీంద్రాదులను గోఘృతాహుతులద్వారా అగ్నిని ముఖముగాఁ జేసికొని యజ్ఞకర్త పిలుచుచుఁ బూజించుచున్నాఁడు. చేతనములైనను అజ్ఞానముచే జడములుగా భావించు వృక్షాదులలో మోదుగు వృక్షము శ్రేష్ఠము. దానిలోని గర్భితమైన అన్నబలాదులను మనము పొందుటకై అగ్నీంద్రాదుల యనుగ్రహమును గోరుచు అగ్నీంద్రాదుల యనుజ్ఞను యజ్ఞమును (దేవపూజను) చేయు యజమానుఁడు యజించుచున్నాఁడు. గోవులు కేవలము "ఆయుర్ఘృతం" నేయియె యాయువు అని చెప్పఁబడు నేయి మనకు మాత్రమె యిచ్చునవి గావు మనద్వారా అగ్నీంద్రాదులకు ఆహుతులను ఇచ్చునవి. అవి క్షీరదాత్రులు మాత్రమె గావు. అవి హోమధేనువులు, అవి దేవపూజకై పాలు నేయి యిచ్చుచున్నవి. కాన వాని సంతానము గోవత్సలు సుఖముగా జీవించుటకై మనము వత్సములను పచ్చని బయళ్ళకు, వనములకుఁ బంపుచున్నాము. మనము కూడ దేవతల పూజకై ఆహుతులకై (దేవతాహ్వానములకై) సరిపోవు క్షీరములను మాత్రమె గ్రహించుచున్నాము. మనము గోవులను తృణజలాదులద్వారా పోషించుచున్నాము గాన మనమును ఆహుతులకు, మనదధిఘృతములకును దూడపోషణకు హానికలుగనంతమాత్రమె గైకొనుచు ఇంకను వాని యాహారమునకే లోటు వచ్చునో యని వానిని లేతదిమెత్తనిది సర్వాహార మూలమునగు తృణములతో నిండిన వనములకుఁ బంపి తిరుగ గోమాత దగ్గఱకుఁ దీసికొని వచ్చుచున్నాము. దీనిలో మన పవిత్రహృదయము ఏ ప్రాణికి స్వల్పహింసనుగూడ గోరని మన మనస్సును వ్యక్తమగుచున్నవి. కనుకనే "దేవోవః సవితా ప్రార్పయతు శ్రేష్ఠతమాయ కర్మణే" దేవుఁడైన సూర్యుఁడు శ్రేష్ఠతమమైన కర్మకై మిమ్ము ప్రేరణ చేయుఁగాక. అని యజమానుఁడు జడములని యజ్ఞానముచే చరించు మన యజ్ఞానమును పోగొట్టుటకై అగ్న్యాదులందు దైవత్వమును గ్రహించు మహర్షులు చేతనములైన గోవులతో మాటలాడుచున్నారు. మన భాష గోవులకు అర్థముగాదని మనమనుకొన్నను మన ప్రేమవర్తనఁబట్టి మన భావమును గోమాతలు గ్రహింపకపోవు.

వ్యాసశిష్యుఁడు వైశంపాయనుడు యాజ్ఞవల్క్యాదులగు శిష్యులకు యజుర్వేదమును చెప్పెను. ఒకప్పుడొక కారణముచే కోపగించి గురువు తన వేద

మును తనకిచ్చివేయుమనగా యాజ్ఞవల్క్యుడు వానిని గ్రక్కివేయగా దేవతలు తిత్తిరి పక్షులై వచ్చి వానిని మరల సమర్పింపగా అవి కృష్ణములుకాగా అవి కృష్ణ యజుర్వేదమనబడెను. పిదప దుఃఖించి యాజ్ఞవల్క్యుడు సూర్యునుపాసించి శుక్ల యజుర్వేదమును పొందెను. అది శుక్ల యజుర్వేదము, యాజ్ఞవల్క్యుడు మరల జాబాల గౌధేయ కాణ్వమధ్యంది నాదు లనుసప్తదశ శిష్యులకువదేశించెను. అవి 42 శాఖలు. వానిలో మైత్రాయణీయ మాధ్యందినీ కాణ్వ తైత్తిరీయ అను పేరుగల ఔఖ్యా ఆపస్తంబ అను 5 శాఖలున్నవి.

సామవేదము

అగ్న ఆయా హి పీతయే గృణానో హవ్య దాతవే నిహోతా సత్సి బర్హిషి" (సామ. 1-1-1-1)

ఓ యగ్నీ! సోమపానముకొఱకు రమ్ము. హవ్యభక్షణకై స్తుతింపఁబడుదువు. దేవతలను బిల్చువాఁడవై వచ్చి దర్భలపైని గూర్చుండుము.

త్వ మగ్నే యజ్ఞానాం హోతా విశ్వేషాం హితం దేవేభిర్మానుషే జనే। (సామ. 1-1- .-2)

ఓ యగ్నీ సర్వయాగములకు హోతవు (ఆహ్వాన కర్తవు) హితుఁడవు. మానవ జనులకై నీవు దేవతలచే నియోగింపఁబడితివి. సామవేదమునకు 13 శాఖలు గలవు. సహస్రశాఖా ప్రవాదము బహువిధ స్వరాది సంయోగమువలన ఒకే మంత్రమునకును బహువిధ సామశ్రుతివలన గలిగినదే. రాణాయణ, శాట్యముగ్న్యః వ్యాసబాగురి ఔలుంఢి మేల్గులని భానుమానౌ పమన్యవ, కౌరాటి, మశకోగార్గ్య వార్షగణ్య కుదుమ శాలిహోత్ర జైమిని అని వారు సామ గానాచార్యులు వానిలో రాణాయణ, కౌథుమి, జైమిని అను మూడు శాఖలు ఇప్పటికిని గలవు.

అథర్వ వేదము

నవాధ్యాథర్వణోఽన్యేతు ప్రాహుః పంచదశాధ్వకం. శంనో విప్రః శం వరుణః శంనో భవతు అర్యమా శంన ఇంద్రో బృహస్పతిః ఇత్యాదులు.

అధర్వవేదములో తొమ్మిది భేదములున్నవి. పైప్పలదాంత, ప్రదాంత, స్నాత, స్రోత బ్రహ్మదాబల, శౌనకి దేవదర్శతి, చరణవిద్య అని. ఇన్నిటిలో ఒక శాఖయే ముద్రితము.

అగ్న్యాదులందలి దైవత్వమును ఋషులు దర్శించిరి, ప్రాణులలోనున్న ఆత్మ బాహ్యనేత్రములకుఁ గనిపింపనట్లు అగ్ని జలాదులందున్న దేవతత్త్వము మన బాహ్యేంద్రియములకు గోచరము కాదు. అట్టి దైవతత్త్వమును పంచభూతములలో నిగూఢమై యున్నదానిని ఋషులు దర్శించి వారితో ప్రత్యక్షమువలె భాషించిరి.

ఓమ్ ఆపోహి ష్ఠా మయోభువః తా న ఊర్జే దధాతన మహే రణాయ చక్షసే యోవశ్శివ తమో రసః తస్య భాజయతేహ నః ఉశతీరివ మాతరః తస్మా అరంగమామ వో యస్య క్షయాయ జిన్వథ. ఆపోజనయథా చ నః (తై. అర. 4-42)

ఓ జల దేవతలారా! సౌఖ్యముచే కూర్చుందురు గాక. మీయన్నరసమనుభవించుటకు రమ్యమైన మీ గొప్పదర్శన భాగ్యము పొందుటకు మమ్ము నిల్పుదురు గాక ప్రేమగల తల్లులవలె మీరు కళ్యాణమైన మీ రసమునకిక్కడ మమ్ముఁ బాత్రులఁ జేయుఁడు. ఆ రసము పొందుటకు మిమ్ము మాటిమాటికి చేరుచున్నాను. జలదేవతలారా! మమ్ము శక్తిమంతులఁ జేయుఁడు.

ఇమం మే వరుణ శ్రుధీహవమద్యా చ మృడయ త్వా మవస్యు రాచకే తత్త్వా యామి.

ఓ వరుణదేవా! ఈ నా యాహ్వానమును వినుము. ఇప్పుడు నన్ను బంధముక్తుని జేయుము. ఆత్మ రక్షణార్థినై నిన్నుఁ బ్రార్థించుచున్నాను. (ఇది శునశ్శేపుడు చేసిన ప్రార్థన) ఈ ప్రార్థన విని వరుణుఁడు శునశ్శేపుని బంధముక్తునిఁ జేసెను. (ఋగ్వేద.)

అగ్నే నయ సుపథా రా యే అస్మాన్ విశ్వానిదేవ వయునాని విద్వాన్ యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాంతే నమ ఉక్తిం విధేమ (ఈశా.)

ఓ యగ్నిదేవా! మమ్ముఁ గర్మఫల భోగరూప ధనముకొఱకు మంచి

మార్గముగుండ నడపుము. నీవు సర్వకర్మలను జ్ఞానములెఱుగుదువు. మేము చేసిన పాపమును పోఁగొట్టుము. నీకు మిక్కిలి నమోవాకములు చేయుదుము.

తమలోని తమ యాత్మలనే చూడలేనివారిది యెట్లు చూడఁగలరు. తమ యాత్మలను చూడఁగల్గినప్పుడీ యగ్న్యాదులను ఎట్లు చూడలేరు. కనుకనే "వాయోత్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి" ఓ వాయువా! నీవే ప్రత్యక్షమైన బ్రహ్మవు" అని ఋషి పలుకుచున్నాఁడు. శరీరమె యాత్మయనెడి అనాత్మ వాదులగు నాస్తికులు చూడలేరు.

యాసాగ్ం రాజావరుణో యాతిమధ్యే సత్యానృతే
అవపశ్యం జనానాం మధుశ్చుత శ్శుచయోయాః
పాపకాస్తా న ఆపఃశ్యం స్యోనాభవంతు

జలములకు రాజైన వరుణుఁడు జనుల సత్యాసత్యముల వివేచనచేయుచు వేనిమధ్య నుండెనో ఆ నీళ్ళు మధువును గురిపించుచు నిర్మలములై పవిత్రము చేయు నీళ్ళు మాకు శుభకరములగు గాక.

జలములలో అంతర్నిహితుఁడై యున్న వరుణదేవుని ఋషి స్తుతించు చున్నాఁడు.

త్వ మగ్నే యజ్ఞానాం హోతా విశ్వేషాం హితం దేవేభి ర్మానుషే జనే"
(సామ వే. 1-1-1-2)

ఓ యగ్నీ! సర్వయాగములకు హోతవు హితుఁడవు. మానవజనులకై నీవు దేవతలచే నియోగింపఁబడితివి. ఓం శం వరుణః శంనో భవత్వర్యమా.

ఈ విధముగా మహర్షులు అగ్న్యాదులను ప్రత్యక్షముగా దర్శించి వారితో మాటాడి వారి కృపకు పాత్రులైరి. ఋషులే గాక కవులుగూడ వృక్షముల లోని దేవతలను దర్శించిరి. అశ్వత్థము వృక్షరాజము శమి (జమ్మి) సకల కష్టము శమింపఁజేయునది. శకుంతలను భర్తయింటికిఁ బంపుచుఁ గణ్వుఁడు "ఓ వృక్షములారా! శకుంతల భర్తయింటికిఁ బోవుచున్నది" సెలవిండు అని అనును. శకుంతల తాను పెంచిన మొక్కలదగ్గఱకుఁ బోయి "వెళ్ళివచ్చెదను" అని సెలవు తీసికొనును. ఇది కాళిదాస మహాకవి భావన. ఇది యెంతటి భావన. కనుకనే కాళిదాసాదులు కవులలో ఋషులు.

అగ్ని మొదలగు వాని స్థానాదులు

దేవత	స్థానము	ఆకారము	భక్తి సాహచర్యములు	భార్యలు	చేయుకర్మ	స్తుతించు దేవతలు	పృథ్వి, లోకము ఆయతనాదులు.
అగ్ని జాతవేదుడు వైశ్వానరుడు	భూమి	అనేకాకారములు పురుషాకారము అపురుషాకాకారము	ఈ లోకము ద్యులోకము ప్రాతః సవనము త్రివృత్స్తోమ రథంతరసామము	అగ్నాయి పృథ్వి ఇల	హవిస్సుదాల్చుట దేవతాహ్వానము	ఇంద్రసోమ వరుణ, పర్జన్యులు ఋతువులు	శరద్ అనుష్టుప్ ఏకవింశ స్తోమము, వైరాజము, పంక్తి
వాయువు ఇంద్రుడు	అంతరిక్షము భూమ్యాకాశ మధ్య		అంతరిక్షము మాధ్యందిన సవనము గ్రీష్మ, త్రిష్టుప్" పంచదశ స్తోము బృహత్	అదితి మొ.	రసానుప్రదానము వృత్రవధ బలకృతి	అగ్ని సోమవరుణ బృహస్పతి బ్రహ్మణస్పతి విష్ణువాయువులు	హేమంతము త్రిషవణము శాక్వరసోమ
సూర్యుడు	దివము అంతరిక్షముపైని		ఈ లోకము తృతీయ సవనము జగతి సప్తదశ	ఉష, సూర్యా వృషాకపాయి సరయూ మొ దేవపత్నులు	రసాదానము రసధారణ సంవత్సరము	చంద్రుడు వాయు	శిశిరము అతి ఛందస్సు త్రయస్త్రింశత్ స్తోమ
సోముడు	అంతరిక్షము		వైడూర్యస్తోమము			పూషరుద్రులు	దైవతస్తోమము

సిద్ధుడు ప్రవరుని కాళ్ళకు రసము పూయగా దాని మహిమచే అతడు హిమాలయమునకు పోయెను. అపుడు అక్కడ వరూధిని యను దేవకన్య ప్రవరుని కామించెను. నేను ఏకపత్నీ వ్రతుడను అని ఆమెను తిరస్కరించెను. తన కాళ్ళరసము మంచుచే కరిగిపోగా ఆకాశగమన శక్తి పోయెను. ఆతడు నిత్యాగ్నిహోత్రుడు కాన అగ్నిని స్తుతించెను. ఆ యగ్ని అతనిని ఇంటికి చేర్చెను. ఇది ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన కవి భావన. ఇది ఎంత గొప్పది.

అగ్నీంద్రాదులను దేవతలుగా దర్శించిన మహర్షులచే అగ్నీంద్రాదులను గూర్చిన విషయములు చెప్పఁబడినవి.

అగ్ని

అగ్నికి జాతవేదుఁడు వైశ్వానరుడు అను పేర్లు గలవు అగ్ని భూమి యందుండును. అగ్ని యాకారము పురుషునివలెను తద్భిన్నమువలెను ఉండును. అగ్నికి ద్యులోకముతోను, ప్రాతస్సవన త్రివృత్స్తోమరథంతర సామలతోను గాయత్రితోమ భక్తివలన సాహచర్యము గలదు. అగ్నికి అగ్నాయి, పృథివి, ఇల అను భార్యలు గలరు. అగ్ని దేవతలకు హవిస్సిచ్చుచు, దేవతలను బిలుచుచు, ప్రకాశమిచ్చుచునుండును. అగ్నిని ఇంద్రవరుణ సోమపర్జన్యులు స్తుతించు దేవతలు. అగ్నికి శరత్తు, అనుష్టుప్పు, ఏకవింశ స్తోమము వైరాజము అను ఆయతనములు గలవు.

వాయువు, ఇంద్రుఁడు

వాయువు, ఇంద్రుఁడును, అంతరిక్షమున అనఁగా భూమికి ఆకాశమునకు (ఆకాశము అనఁగా మేఘమండలము ప్రాణవాయువు గల భాగము.) మధ్యభాగమున నుందురు. అంతరిక్షలోక, మాధ్యందిన సవన, గ్రీష్మ త్రివృత్స్తోమ, త్రిష్టుప్పు పంచదశ స్తోమములతో భక్తి సాహచర్యము గలదు. అదితి మొదలగువారు భార్యలు. రసము (జలము) నిచ్చుచు వృత్రవధ (మేఘమండల భేదము) చేయుచు బలమిచ్చుచు నుందురు. వాయువును ఇంద్రుని అగ్నిసోమ వరుణ పూష బృహస్పతి పర్వత కుత్స విష్ణులు స్తుతింతురు. హేమంత, పంక్తి ఛందస్సు, త్రివషవణ శాక్వర సామములు ఆయతనములు. శిశిరము అతిఛందస్సు త్రయస్త్రింశత్స్తోమ దైవతసోమద్యు భక్తులు గలవు.

సూర్యుఁడు

సూర్యుఁడు మేఘమండలముపైని దివమున నుండును. ఇహలోక తృతీయసవన వర్షజగతీ, సప్తదస్తోమ వైరాజములతో సూర్యునికి భక్తి సాహచర్యము గలదు. రసమును (జలమును) తీసికొనుట దానిని ధరించుట సూర్యుని పని. సూర్యుని చంద్ర వాయు సంవత్సర దేవతలు స్తుతింతురు. శిశిరము అతిఛందస్సు, త్రియస్త్రింశస్తోమము దైవతసామము ఆయతనములు.

ఈ విధముగా అగ్న్యాదులను మహర్షులు దర్శించినట్లు యాస్కమహాముని నిరుక్తములో వివరించి యుదాహరణములు చూపెను.

ఈ యింద్రాదుల నుద్దేశించిచేయు యజ్ఞములు హింసాపరములు కావు. అసలు అధ్వర పదమునకు హింస లేనిది. ధ్వరము=హింస అది లేనిది అధ్వరము అని సాయణాదులు చెప్పిరి. "మాహింస్యాత్ సర్వా భూతాని" అన్ని భూతములను హింసింపరాదు. అనియు వేదములు ఉద్ఘోషించుచున్నవి. మనుష్యులు పరమేశ్వరుని కర్పించునవైవేద్యాదులు, వారివారికి దొరకు నాహారములను బట్టియు. వారివారికిష్టమైన వానిని బట్టియు కొన్ని హింసామయ యజ్ఞములు పూర్వము జరగెడివందురు. మఱియు యజ్ఞములలోఁ జేయు హింస హింస కాదనియు నందురు. అశ్వమేధాది యాగములను రాజులు చేయువారు. వారు మాంసాహారులు గనుక వారట్లు చేయుట తటస్థించినది. యదన్నః పురుషస్తదన్నాస్తస్య దేవతాః (రామాయణము) ఋత్విక్కులు, బ్రాహ్మణులు గదా వారట్లు చేయించిరని విమర్శగూడ గలదు. ఆలంభమను పదమునకు హింస యర్థము చెప్పుదురు. కాని ఆలంభపదమునకు 'పొందుట' అని యర్థమును సాయణాచార్యులుగూడఁ జెప్పిరి.

ఈ యజ్ఞాదులెట్లు చేయవలయును? వాని ఫలితములను విషయములను గూర్చి ఆపస్తంబాది శ్రౌత సూత్రములలో వివరించఁబడినది. ఏ మంత్రమును ఉచ్చరించి యే కర్మ చేయువలయునో అందు వివరించఁబడినవి. పుత్రికాములు వర్షాదికాములు ఏ యజ్ఞములు చేయవలయునో ఆ విషయములు బ్రాహ్మణ గ్రంథములందును జెప్పఁబడినది.

ఆహుతులవల్ల వర్షాదులు కలుగును.

అగ్నౌ ప్రాస్తాహుతిః సమ్యగాదిత్య ముపతిష్ఠతే
ఆదిత్యా జ్జాయతే వృష్టి వృష్టేరన్నం తతః ప్రజాః

అగ్నియందు ప్రేల్చఁబడిన యాజ్యాహుతి సరిగా సూర్యునిఁ జేరును. ఆ సూర్యునినుండి వర్షము వచ్చును. ఆ వర్షమువలన అన్నము (ఆహారము) పుట్టును. దాని తరువాత ప్రజలు అనఁగాఁ ప్రాణులు పుట్టునని మనుస్మృతి చెప్పుచున్నది. ఈ విషయమునునే భగవద్గీత యిట్లు చెప్పుచున్నది.

"అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః (భగ. 3-14)

అన్నమువలన ప్రాణులు పుట్టుచున్నవి. మేఘమువల్ల అన్నము కలుగును. యజ్ఞమువల్ల మేఘము పుట్టును. యజ్ఞము కర్మవలనఁ బుట్టును.

ఏవం ప్రవర్తితం చక్రం నాను వర్తయతే హయః
అఘా యురింద్రియారామో మోఘం పార్థ సజీవతి (భగ. 3-16)

ఇట్లు ప్రవర్తించిన చక్రమును ఎవఁడు త్రిప్పఁడో వాడు పాపయుక్తమైన యాయువు గలవాఁడై ఇంద్రియ సుఖములందు నిమగ్నుఁడై వాఁడు వ్యర్థముగా జీవించును. అని స్మృతి భగవద్గీతలు యజ్ఞములు అవశ్యాచరణీయములుగాఁ జెప్పుచున్నది. ఇట్లు స్మృతులు ఘోషించిన ప్రకారముచేయక పోవుటచే అనావృష్ట్యతి వృష్టులు కలుగుచున్నవని మనము గ్రహింపవలయును. దిలీపుఁడు వసిష్ఠునితో నిట్లు అనును.

హవి రావర్జితం హోత స్త్వయా విధి వదగ్నిషు
వృష్టి ర్భవతి సస్యానా మవగ్రహ విశోషిణాం (రఘు. 1-62)

ఓ హోతా! విధి యుక్తముగా అగ్నులందు హోమము చేయఁబడిన హవిస్సే యనావృష్టిచే నింకిన సస్యములకు వర్షమగుచున్నది" అని కాళిదాసు వర్ణించెను.

తవ మంత్రకృతో మంత్రై ర్దూ రాత్ప్ర శమితారిభిః
ప్రత్యాదింశ్యంత ఇవమే దృష్టలక్ష్య భిదః శరాః (రఘు. 1-61)

"మంత్రద్రష్టలైన నీయొక్క పరోక్షములో నున్న శత్రువులను శాంతిపఱచు-మంత్రములచే-ప్రత్యక్షముగానున్న లక్ష్యమును భేదించు నాశరములు నిరాకరింపఁబడుచున్నవివలె నున్నవి" అని కాళిదాసు మంత్ర ప్రభావమును సత్యముగా వర్ణించెను.

దుదోహ గాంస యజ్ఞాయ సస్యాయ మఘవాదివం
సంపద్వినిమయే నోభౌద దధతుర్భువన ద్వయం (రఘు. 1-26)

యజ్ఞమునకై దిలీపుఁడు భూమియనెడు గోవు పిదికెను. ఇంద్రుడు సస్యములకై దివమనెడి గోవును పిదికెను. తమకున్న సంపదలను మార్చుకొనుచు ఇద్దఱు రెండు లోకములను (భూమి స్వర్గ లోకములను) ధరించిరి.

ఋగ్వేదాదులకు శాఖాదులు

(శౌనకునిచేఁ జరణవ్యూహములోఁ జెప్పఁబడినవి)

వేదము	శాఖలు	బ్రాహ్మణములు	ఆరణ్యకములు	ఉపనిషత్తులు
ఋగ్వేదము	1 శాకల 2 బాష్కల 3 ఆశ్వలాయన 4 సాంఖ్యాయన 5 మాండూకాయన 6 శాఖలు లోపించెను	1 ఐతరేయ 2 శాంఖ్యాయన (కౌషీతకి) 3 పైంగిరాహస్యము 4 సాత్యాయనము	ఐతరేయారణ్యకము కౌషీతకి ఆరణ్యకము	ఐతరేయోపనిషత్తు 2 కౌషీతకి ఉపనిషత్తు
శుక్ల యజుర్వేద సంహిత లేక వాజసనేయ సంహిత (సూర్యుడు వాజి అయి చెప్పినది.)	మాధ్వందిన శాఖ కణ్వశాఖ కపిష్ఠల శాఖ	శతపథ బ్రాహ్మణము	బృహదారణ్యకము	ఈశావాస్యోపనిషత్తు బృహదారణ్యకోపనిషత్తు
కృష్ణ యజుర్వేదము లేక తైత్తిరీయ సంహిత	తైత్తిరీయ శాఖ మైత్రాయణీ శాఖ కఠశాఖ	1 వల్లభి 2 సత్యాయన 3 వైత్రా కృష్ణయజుర్వేద బ్రాహ్మణము	తైత్తిరీయారణ్యము	తైత్తిరీయోపనిషత్తు 2 మైత్రాయణీయోపనిషత్తు కఠోపనిషత్తు
సామవేదము కౌథుమ సంహిత	కౌథుమశాఖ రాణాయనీయ జైమిని	తలవకార తాండ్య, షడ్వింశ సామవిధాన	ఛాందోగ్యారణ్యము జైమినీయారణ్యక	కేనోపనిషత్తు ఛాందోగ్యోపనిషత్తు జైమినీయోపనిషత్తు
అథర్వ వేదము శౌనకీ శాఖ	పిప్పలాద శాఖ	గోపథ బ్రాహ్మణము		ముండకోపనిషత్తు మాండూక్యము ప్రశ్న

కల్పసూత్ర గ్రంథాలు

సూత్ర గ్రంథం	ప్రాచీన విభాగము	నవీన విభాగము	మంత్ర ద్రష్ట లగు ఋషులు	దేవతలు
	అష్టకములు 8	మండలములు 10	గృత్సమద,	ఇంద్ర సూర్య
ఆశ్వలాయన	అధ్యాయ	అనువాక	విశ్వామిత్ర	మరుత్తులు
శ్రౌత సూత్ర	ములు 64	ములు 85	వామదేవ అత్రి	వరుణ విష్ణు
	వర్గములు	సూక్తములు	భరద్వాజ	అదితి పూష
	100 పైగా	1018	వసిష్ఠాదులు	అశ్వినీ కుమార
	ఋగ్వేద మంత్రములు			రుద్ర పర్జన్య
		105859		
ఆపస్తంబ		దపములు		మిత్ర
బౌధాయన		153826		సవితృ
హిరణ్యకేశి		అక్షరములు		వివస్వ మొ.
భారద్వాజ		432000		
మానవ				

సామవేదములోని పూర్వాచికములు ఆగ్నేయాదిపర్వము లై దున్నవి. ఉత్తరాచికములు దశరాత్ర, సంవత్సరసత్ర ప్రాయశ్చిత్త క్షుద్రాద్యనుష్ఠానములున్నవి. సంగీతమునకి వేదము మూలము.

సామవేదములో

కౌథుమ సంహితకు మశక కల్పసూత్రము, లాట్యాయన శ్రౌత సూత్రము,
రాణాయణీయ సంహితకు ద్రాహ్యాయణ శ్రౌతసూత్రమును గలవు.
అథర్వవేదమునకు వైతాయన కల్పసూత్రము గలదు.

హోత, అధ్వర్యు, ఉద్గాత, బ్రహ్మల కృత్యములు

ఋక్కులచే (ఋగ్వేదముచే) స్తుతించుచు దేవతలను ఆహ్వానించువాఁడు హోత. యజ్ఞములలో యజుస్సులచే (యజుర్వేదముచే) దేవతలను పూజించుచు యజ్ఞము చేయించువాఁడు అధ్వర్యువు. యజ్ఞములో సామగానముచే (సామవేదముచే) మంత్రములను జదువువాఁడు ఉద్గాత. యజ్ఞకార్యములను జూచువాఁడు బ్రహ్మ. ఇతఁడు అథర్వవేద మంత్రములచే చేయును.

ఋగ్వేదములోని విషయ విభాగము

ప్రతివేదము సంహిత–బ్రాహ్మణము–ఆరణ్యకము–ఉపనిషత్తులు అని నాలుగు విధములుగా వ్యాసభగవానునిచే విభజింపఁబడినదని యిదివఱకుఁ జెప్పియుంటిమి.

వేదములోని భాగమె బ్రాహ్మణము విధి బోధకము. "మంత్రబ్రాహ్మణయోర్వేద నామధేయం" (ఆప. శ్రౌ. సూ. 24-1-31)

మంత్రములకు అనఁగా సంహితకు బ్రాహ్మణములకు వేదమని పేరు అని ఆపస్తంబుఁడనెను. "మంత్రబ్రాహ్మణం వేదమిత్యాచక్షతే" (బౌ. గృ. 2-6-3) మంత్రములు బ్రాహ్మణములు వేదమందురు అని "బ్రాహ్మణం బ్రహ్మసంఘాతే వేదభాగే నపుంసకం." (మే. కో.)

